సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 22, ఫిబ్రవరి 2025 పేజీలు - 8

# యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేకం కార్యక్రమానికి కేసీఆర్‌కు ఆహ్వానం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : అనంతరం జరిగే యాదగిరి గుట్ట బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా.. పూజారుల ఆహ్వానం నాటి కేసీఆర్ ప్రభుత్వం పునర్నిర్మాణం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన స్వర్ణ విమాన గోపురానికి.. ఈనెల 23న మహా కుంభాభిషేకం కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, యాదగిరిగుట్ట పునర్నిర్మాణకర్త, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆలయ పూజారులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మార్చి నెల 1 నుంచి 11వ తారీఖు వరకు జరిగే యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా కేసీఆర్‌ను కోరారు.

### పిఒ, ఏపీవో, సెక్టోరల్ అధికారులు బ్యాలెట్ బాక్సులు,

# బ్యాలెట్ పేపర్ల పై అవగాహన కలిగి ఉండాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తున్నందున పిఒ, ఏపీఓ, సెక్టోరల్ అధికారులు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అదనపు రిటర్నింగ్ అధికారి జే.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో పిఒ, ఏపిఓ, సెక్టోరల్ ఆఫీసర్లకు నిర్వహించిన రెండో విడత శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్సులు తెరవడం, మూయడం, అదేవిధంగా సీల్ చేయడం, బ్యాలెట్ పేపర్ల ను ఎలా వినియోగించాలో క్షుణ్ణంగా తెలియజేశారు. అంతేకాక స్టాచ్యూటరీ మెటీరియల్, నాన్ స్టాచ్యూటరీ మెటీరియల్ అన్నిటి పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. ప్రత్యేకించి పిఓ డైరీ కచ్చితంగా రాయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు, జాయింట్ కలెక్టర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అన్ని విషయాలపై అవగాహన కల్పించారు. ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఇంటర్ పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : వచ్చేనెల మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై అధికారులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు 2025 మార్చి 5వ తేదీ నుండి మార్చి25వ తేదీ వరకు జరుగుతాయని, జిల్లా లో 29 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 6208 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6350 మంది మొత్తంగా 12558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపులో అత్యంత భద్రత తీసుకో వాలన్నారు. విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో,ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను,వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాల న్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని, ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. తదుపరి పరీక్ష అయిపోయిన ప్రతి రోజు సంబంధిత జవాబు పత్రాలు సరిగా పార్సెల్ చేసి (డిఆర్‌డిసి)కు ఎస్కార్ట్ ద్వారా జాగ్రత్తగా తీసుకొని వెళ్లాలన్నారు. మొబైల్ ఫోన్ అనుమతించడం జరగదన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకో వాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారిచే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదు అన్నారు.విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. భువనగిరి, చౌటుప్పల్ ఆర్‌డిఓలు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, ఏసిపి రమేష్, అధికారి రోజా రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా ట్రెజరీ అధికారి సంపూర్ణ,మున్సిపల్ కమిషనర్ రాజలింగం,జిల్లా వైద్య అధికారి మనోహర్, అధికారులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అధికారులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

### - నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

### - బీసీ వెల్ఫేర్, కస్తూరిబా గాంధీ అధికారులకు షోకాజ్ నోటీసులు జారి

### - ఆత్మవిశ్వాసంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : విధి నిర్వహణలో అధికారులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు ఉంటాయని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. శుక్రవారం మండలంలోని బీసీ వెల్ఫేర్ బాలుర గురుకుల విద్యాలయం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బీసీ బాలుర విద్యాలయంలో అందుబాటులో లేని వార్డెన్ కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పలు ప్రశ్నలు అడుగుతూ ఆత్మవిశ్వాసం లక్ష్యంతో ఉన్నత శిఖరాలను ఎదగాలని సూచించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం బాలికలకు పలు రకాల ప్రశ్నలు వేస్తూ టీచర్‌గా విద్యాబోధన చేశారు.అడిగిన వెంటనే సమాధానం

మిగతా 2లో

# పెద్దగట్టు హుండీ ఆదాయం రూ. 31,29,686



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా పేరొందిన పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి జాతరకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ క్రమంలో గత ఐదు రోజులుగా జరిగిన జాతరలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకలను అధికారులు చివ్వెంల మండలం తహశీల్దార్ సిహెచ్ కృష్ణయ్య, పెద్దగట్టు చైర్మన్ పోలెబోయిన నర్సయ్య యాదవ్, ధర్మకర్తల మండలి, నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ పరిశీలకురాలు బి సుమతి సమక్షంలో లెక్కించారు. కేవలం నగదు రూపంలో గత జాతరకు రూ.25,71,294 రాగా, ఈ జాతరకు రూ.31,29,686 వచ్చినవి. గత జాతర కంటే ఈ సంవత్సరం 5,58,392 ఎక్కువగా వచ్చాయి. నగదుతో పాటు మిశ్రమ వెండి 425 గ్రాములు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి కె కుశలయ్య తెలిపారు.

సూర్య



# నలుగురు విద్యార్థులను అంబరుపేట్ పోలీసులకు అప్పగింత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి శివారులో నలుగురు విద్యార్థులను తిరుగుతుండగా గుర్తించి పోలీస్ స్టేషన్ తరలించిన యాదగిరిగుట్ట పోలీసులు. పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి నలుగురు విద్యార్థులను విచారించగా హైదరాబాద్‌లోని అంబర్ పేట్ పటేల్ నగర్ నుండి ఇంట్లో చెప్పకుం డా యాదగిరిగుట్టకు వచ్చినట్టు గుర్తించిన పోలీసులు. నలుగురు విద్యార్థులు మొన్న సాయంత్రం ఇంట్లో నుండి వచ్చినట్టు తెలిపిన పోలీసులు. నాలుగురు విద్యార్థుల తప్పిపోయినట్టు అంబర్ పేట పోలీస్ స్టేషన్‌లో మిసింగ్ కంప్లెయింట్ నమోదు. స్కూల్‌లో టీచర్స్ మందలించడంతో చెప్పకుండా వచ్చినట్టు తెలిపిన పోలీసులు.. యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో అంబర్ పేట పోలీస్‌లకు అప్పగించిన యాదగిరిగుట్ట పోలీసులు. యాదగిరిగుట్టమండలం దాతర్‌పల్లి గ్రామఎన్ శివారులో నలుగురు బాలురు తిరుగుతుండగా మా సిబ్బంది ఇట్టి నలుగురు పిల్లలను పట్టుకొని పోలీసు స్టేషన్ కి తీసుకొని విచారించగా వారి 1)అజ్మద్ తండ్రి అక్బర్, వయస్సు: 14 సం.లు, 2)హర్షవర్ధన్ తండ్రి లేట్ అశోక్, వయస్సు: 14 సం.లు, 3)తేజ్ నాథ్ రెడ్డి తండ్రి భాస్కర్, వయస్సు: 13 సం.లు,4) నితేష్ కుమార్ తండ్రి రాంరాజ్ తెలిపినారు. ఈ నలుగురు పిల్లలు ఇంట్లో ఎవరికి చెప్పకుండా పటేల్ నగర్,అంబర్ పేట్, హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు వచ్చారు.

# న్యాయవాదుల చట్టానికి సవరణలు చేస్తూ తలపెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులపై పలు ఆంక్షలు విధిస్తూ న్యాయవాదుల చట్టానికి పలు సవరణలు చేస్తూ రూపొందించ తలపెట్టిన బిల్లును బేషరతుగా ఉపసింహరించుకోవాలని పలువురు న్యాయ వాదులు డిమాండ్ చేశారు.న్యాయవాదుల చట్ట సవరణ బిల్లుకు కేంద్ర న్యాయవాదుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం స్థానిక కోర్టు నందు న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాద రంగంలోనికి ప్రజాప్రతినిధులను పంపిస్తూ, న్యాయవాదులపై పలు ఆంక్షలు విధిస్తూ రూపొందిస్తున్న బిల్లును దేశవ్యాప్తంగా లక్షలాది మంది న్యాయవాదులు వ్యతిరేకిస్తున్నారన్నార. బార్ కౌన్సిల్ కార్యవర్గంలో ఇద్దరు ప్రజాప్రతినిధులు ఉండేలా చట్టసవరణలు రూపొందించబోతున్నారని రాజకీయ నాయకులు రంగప్రవేశం చేయడం వలన బార్ కౌన్సిలర్ రాజకీయం కానున్నదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన బార్ కౌన్సిల్ వ్యవహారాలలో రాజకీయ జోక్యం తోడవడం వలన ఆ వ్యవస్థ భ్రష్టు పట్టి రాజకీయ ఒత్తిళ్లకు గురికావడం ముఖ్యంగా అధికార పార్టీ కనుసన్నల్లో పనిచేయవలసిన దుస్థితి ఏర్పడ నున్నదని ఇది న్యాయవ్యవస్థలో తీవ్ర పరిణామమని వారు ఆందోళన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా న్యాయవాదులు తమ హక్కుల పరిరక్షణకు ఉద్యమించకతప్పదని వారు హెచ్చ రించారు.బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను రెండవ అదనపు న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ, సీనియర్‌సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీప్రసాద్‌లకు అంద చేశారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నాగేశ్వర రావు, న్యాయవాదులు శ్రీనివాసరావు,యాదగిరి , అంజయ్య, శ్రీనివాసరావు,నాగార్జున, ప్రశాంత్, రమణారెడ్డి,అంజయ్య,వెంకటరెడ్డి, శ్రీనివాసరావు , నాగేందర్‌నాయక్, వీరు,నాగపాషా, వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్, శ్రీనునాయక్,సైదా హుస్సేన్, నాగేశ్వరరావు,శివకృష్ణ పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అధికారులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పిన విద్యార్థులకు అభినందించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. కలెక్టర్ వెంట చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి,తహసిల్దార్ ఏమ్.నరేందర్, మండల అభివృద్ధి అధికారి శాంత కుమారి, ఆర్.ఐ సట్టు నాగరాజు,మునుగోడు గ్రామం పంచాయతి కార్యదర్శి పిన్నింటి రాజశేఖర్ రెడ్డి,సి.ఓ శ్రీరామోజు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా సుగుణ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా బచ్చలకూరి సుగుణ నియమితులయ్యారు.శుక్రవారం హుజూర్‌నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా తన నియామక ఉత్తర్వులను అందుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నార.తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణనతం చిన్నవెంకటరెడ్డి,పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# దేవాలయంలో గోమాతకు గోపూజా కార్యక్రమం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహా వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు అంజయ్య, హరీష్‌కుమార్, కవిత,నరసింహా రావు,కృష్ణప్రసాద్,హనుమంతరావు, ఆలయఈవో లక్ష్మణ్‌రావు,అర్చకులు హరీష్‌చార్యులు , చొంటి పద్మ,మంచాల శ్రీధర్,మాదాడి శ్రీధర్‌రెడ్డి,గండి సృజన్‌గౌడ్,యరగాని రమేష్,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తాం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో రెడ్ బుక్ డే సందర్భంగా నియోజకవర్గ ంలోని మండలాల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇండ్లు, ఇండ్ల స్థలాలు,రేషన్‌కార్డుల సమస్య తీవ్రంగా ఉందన్నారు.ప్రభుత్వం సొంత స్థలం ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించేందుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తానని చెప్పిందన్నారు.స్వంత స్థలం ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. పేదప్రజలకు పనులు లేక ఆర్ధికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుందన్నారు. మిర్చికి సరియైన ధర లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. మిర్చికి క్వింటాకు రూ.25వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షేక్ యాకూబ్,దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,తంగెళ్ల వెంకటచంద్ర, పోసనబోయిన హుస్సేన్,మాలోతు బాలునాయక్,కందుల సుందర మల్లేశ్వర్‌రెడ్డి, పాశం వెంకటనారాయణ,ఇందిరాల త్రివేణి ,చిన్నం వీరమల్లు, తుమ్మల సైదులు, తుమ్మకొమ్మ యోనా ,జక్కుల వెంకటేశ్వర్లు,యానాల సోమయ్య, రేపాకుల వీరస్వామి,మాదూరి నరసింహాచారి,చందాల భిక్షం,సిద్ధెల వెంకటయ్య పాల్గొన్నారు.

# జాతర విధులు నిర్వర్తించిన సిబ్బందికి అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ



చివ్వెంల, మేజర్‌న్యూస్ : దురాజుపల్లి పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి వారి జాతర ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదు, ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు, నేరాలు, ప్రమాదాలు జరగకుండా కృషి చేశామన్నారు. జాతరలో జిల్లా పోలీసు సిబ్బంది ముందస్తు ప్రణాళికతో పనిచేశారని అభినందించారు. సూర్యాపేట డిఎస్పీ రవి, రూరల్ సిఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేశ్వర్ ప్రణాళిక ప్రకారం పనిచేశారని అన్నారు. జిల్లా పోలీసు శాఖకు, జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి అతి పెద్ద జాతరకు పోలీసు బందోబస్తు చాలా ముఖ్యమన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన జాతర నందు ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారుల సూచనల ప్రకారం 2000 మంది పోలీసు సిబ్బందిచే మూడు విడతలుగా 24 గంటలు, ఐదు రోజులపాటు భారీ బందోబస్తు నిర్వహించడం జరిగిందన్నారు. మఫ్టీ టీమ్స్, క్రైమ్ టీమ్స్, టెక్నికల్ టీమ్స్, కమ్యూనికేషన్ విభాగం, షీ టీమ్స్, స్పెషల్ పార్టీలు, డాగ్ స్క్వాడ్స్, బాంబ్ స్క్వాడ్స్, ప్రోటోకాల్ ప్రకారం ఈ బందోబస్తు నందు విధులు నిర్వర్తించారు. జాతర ప్రదేశంలో పోలీసు కంట్రోల్ రూమ్‌తోపాటు పోలీసు హెల్ప్‌లైన్ సెంటర్స్ ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించాం అన్నారు. జాతర ముగిసినందున జాతీయ రహదారి 65పై వాహనాలు ఎదావిధిగా వెళ్తాయి, మళ్లింపులు అన్ని పునరుద్ధరించడం జరిగిందన్నారు. వాహనదారులు వేగంగా వెళ్ళకుండా నిదానంగా వెళ్ళాలని కోరారు.

# తెలంగాణను ఏడారిగా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది

## మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : కృష్ణా నది నీటిని అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్న అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కండ్లున్న కబోదిలా ఉందని రాజ్యసభ సభ్యులు, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ వెయ్యి టిఎంసీల నీరువస్తే అందులో 60 శాతం ఆంధ్ర, 40శాతం తెలంగాణ వాడుకోవాల్సి ఉన్నప్పటికి ఇప్పటి వరకు పదివేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రకు దొంగతనంగా తరలించారని అన్నారు. వాళ్లకు రావల్సిన నీటినే కాకుండా ఇంకా అక్రమంగా నీటిని తరలిస్తున్న ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటి రెడ్డిలు నోరు మెదపకపోవడం మన దౌర్భాగ్యమన్నారు. మా నాయకులు హరీష్ రావు కృష్ణా జాలను అక్రమంగా వాడుకుంటున్నారని కేఆర్‌ఎంబి వద్ద ధర్నా చేస్తామని, ఢిల్లీకి వెళ్తామని హెచ్చరించిన తర్వాత కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కృష్ణ నదిపై తుంగభద్ర, నావలి రెండు చెక్‌డ్యాములు తయారు చేసేందుకు ఆంధ్ర తిరుగుతున్నా ఆ ప్రాజెక్టులు కట్టవద్దని కెఆర్‌ఎంబికి పోయి చెప్పిన దాఖలాలు లేవన్నారు. బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా, కేంద్ర మంత్రులుగా బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఉన్న ఈ విషయమై స్పందించలేదని విమర్శించారు. తెలంగాణ వాటా ప్రకారం కృష్ణా జలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ రెండవ దశ ద్వారా ఆరేండ్లు నీళ్లు ఇచ్చామని ప్రస్తుతం నీళ్లు ఇవ్వకపోవడంతో తుంగతుర్తి, సూర్యాపేట, మునగాలలో పంటలు ఎండిపోతున్నాయన్నారు. కృష్ణ జలాలు ఆంధ్రకు అక్రమ తరలింపును అడ్డుకోవడంతోపాటు రైతుల పంటలకు సకాలంలో నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి సారథ్యంలో సూర్యాపేట జిల్లా నుంచి జలపోరాటం మొదలవుతుందన్నారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, మాజీ జడ్‌పిటిసి జీడి బిక్షం, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు తూడి నరసింహారావు తదితరులు ఉన్నారు.



# వీరారెడ్డి మృతి బిఆర్ఎస్‌కు తీరనిలోటు



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః వీరంరెడ్డి వీరారెడి బిఆర్‌ఎస్‌కు,గ్రామప్రజలకు తీరనిలోటని మాజీ వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీలవెంకటరమణారెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వీరంరెడ్డి అంజిరెడ్డి తండ్రి వీరారెడ్డి మృతి చెందడంతో ఆమె వీరారెడ్డి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు వీరంరెడ్డి శంభిరెడ్డి,మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య,నట్టె సైదయ్య,మూల గుండ్ల ప్రతాపరెడ్డి, గుర్రం సీతారామిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ దస్తగిరి,అమరవరపు నగేష్ పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః లయన్స్‌క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జీలకర రామస్వామి,జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఎం భట్టు మధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాతృభాషపై మక్కువ కలిగి ఉండాలని, విద్యార్థులు తెలుగు భాషలో చదవడం, రాయడం లో నైపుణ్యం సాధించాలన్నారు. భాష నైపుణ్యంతో విజ్ఞానాన్ని సంపాదించి ఉన్నతస్థాయికి చేరు కోవాలని కోరారు.రావుల స్వరూప్ రూ.5వేలు, పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కొణతం వెంకటరెడ్డి రూ.3 వేలతో 50 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అంద చేశారు.కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రె డ్డి సైదిరెడ్డి, ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు,చిత్రం విశ్వనాథ్ ,పూర్ణచంద్రరావు, తెలుగు ఉపాధ్యాయులు బికోజి బాలు, వీరబాబు, రషీద్‌ఖాన్, జానకిరాములు, శౌరి,వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు,మాధవి,జానయ్య, భానుమతి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, యాదగిరి ,లాల్,విజయలక్ష్మి,సరస్వతీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎన్నో కష్ట నష్టాల గుండా కొనసాగే పోరాటం విప్లవం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః విప్లవం విందు భోజనం కాదని,అది ఎన్నో కష్టనష్టాల గుండా కొనసాగే పోరాటమని అలాంటి పోరాటానికి బలమైన విప్లవ సిద్ధాంతంపై ఆధారపడిన విప్లవ పార్టీ నిర్మాణ అవసరాన్ని గుర్తించి తీవ్రంగా శ్రమించాలని సిపిఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ అన్నారు. సిపిఐ (ఎంఎల్) ప్రతిఘటన,సిపిఐ(ఎంఎల్) రాంచంద్రన్, సిపిఐ(ఎంఎల్) క్రాంతి మూడు విప్లవ సంస్థలు సిపిఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా ఐక్యమై సంవత్సరం పూర్తయిన సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని కీతవారిగూడెంలో పార్టీ అధికార ప్రతినిధిగా బుద్ధ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హజరై మాట్లాడారు.వ్యక్తిగత రాజకీయ అవకాశ వాదులను,పదవి వ్యామోహా పరులను పార్టీ నుండి తొలగించడం వలన చంంద్రపుల్లారెడ్డి పార్టీ బలమైన పార్టీగా నిలిచిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదివాసి ప్రజలపై కక్షగట్టి, మావోయిస్టుల పేరుతో అంతిమ యుద్ధాన్ని ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అంతిమయుద్ధం ప్రజలదే కానీ నరేంద్రమోడీ, అమిత్‌షాలది కాదన్నారు.అడవిలో ఉన్న అపార మైన నిధి,నిక్షేపాలను బడా కార్పొరేట్ సంస్థల పెద్దలైన ఆదానీ,అంబానీలకు దోచిపెట్టే కుట్రలో భాగంగా ఆదివాసులను,మావోస్టులను ఎన్‌కౌంటర్ పేరుతో వందలాది మందిని బిజెపి ప్రభుత్వం కాల్చి చంపుతున్నదన్నారు.కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి,పిడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ,తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు పాల్గొన్నారు.

# పట్టపగలే దొంగత భీభ త్సం

## – ఒక్కరోజే పలు ప్రాంతాల్లో చోరీ



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని నర్సయ్యగూడె ం ఐదవవార్డులో శుక్రవారం పట్టపగలు దొంగలు భీభత్సం సృష్టించారు. నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం నర్సయ్యగూడెం గ్రామానికి చెందిన పేరం వెంకన్న ఇంట్లోకి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు,బీరువా పగులకొట్టి ఏడున్నర తులాల బంగారం,15 తులాల వెండి,రూ.20వేల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.వెంకన్న భార్య వ్యవసాయ పనులకు వెళ్లగా పురుగుమందుల కంపెనీలో పని చేస్తున్న వెంకన్న మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చే సరికి తలుపులు తెరచి ఉండటంతో 100కు డయల్ చేయగా పోలీసులు వచ్చి ఇంటిని పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రమాదవశాత్తు ఇంటి డాబా పై నుండి కింది పడి యువకుడి మృతి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రమా దవ శాత్తు ఇంటి డాబా పై నుండి కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది.శుక్రవారం ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం తుమ్మలపల్లి సాయిరాం (33) ఫిల్మ్ ఇండ్రస్టీ నందు కెమెరామెన్‌గా పనిచేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి వనస్థలిపురం నందు చిత్రసీమ కాలనీలో నివాసం ఉంటున్నాడు.ఈ నెల 20వ తేదీన రాత్రి తన స్నేహితుడు అయిన నవీన్‌తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని తన మామ సామనూరి నాగరాజు ఇంటికి కారులో వచ్చి నాగరాజుతో మాట్లాడి, కుమారుడు శ్రేయన్స్‌ను చూసి తిరిగి రాత్రి హుజూర్‌నగర్‌లోని నరేష్‌భావ ఓరుగంటి శ్రీనివాస్ ఇంటికి వెల్లి రాత్రి 10:20 గంటల సమయంలో ఇరువురు డాబా ఎక్కి మద్యం త్రాగుచుండగా ప్రమాదవశాత్తు సాయిరాం డాబా పై నుండి కింద పడి తలకు బలమైన గాయం తలిగి చనిపోయినాడని, తన కుమారుడి మృతిపై అనుమానం కలదని మృతుని తల్లి తుమ్మలపల్లి పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సైబర్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గోపికృష్ణ తెలిపారు. శుక్రవారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో పోలీసు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తుపానీయాలపై పోలీసు కళాబృందంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలన్నారు. లక్ష్యంతో విద్యనభ్యసించి జీవితంలో ఉన్నతంగా జీవించాలని కోరారు. పోలీసు కళాబృందం పాడిన పాటలు



చేసిన నృత్య ప్రదర్శనలను బాలికలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ మణెమ్మ, పోలీసు సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, పోలీసు కళాబృందం కళాకారులు ఎల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

## తహశీల్దార్ లాలూ నాయక్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన మండల ప్రజలందరికి అందేలా చూడాలని తహశీల్దార్ ధరావత్ లాలూ నాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో జరిగిన వివిధ శాఖల అధికారులతో మండల అభివృద్ధిపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేసవికాలం సమీపించినందున ఎలాంటి నీటి కొరత లేకుండా,. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు, రైతుబరోసా, ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై దరఖాస్తులు పెట్టుకున్న వారిపై గ్రామాల్లోకి వెళ్లి సమగ్ర విచారణ జరిపి అర్హత కలిగిన వారికి న్యాయం చేసే విధంగా వివిధ శాఖల అధికారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్లుఎస్ ఏఈ శ్రీనివాస్, ఎస్సై గోపికృష్ణ, ఎస్ఆర్ఎస్‌పి అధికారి సుజాత, ఏపీఎం అజయ్ నాయక్, ఏపిఓ రవి, విద్యుత్ అధికారి శ్రీనివాస్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసంతోషిమాత దేవాలయంలో మహాశివరాత్రి వేడకలు

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : అడిగిన వెంటనే కోర్కెలు తీర్చే ఆ బోలా శంకరుడు శ్రీసత్యసాంబ శివ స్వామి వారి మహాశివరాత్రి వేడుకలు ఈనెల 24 నుండి 27 వరకు నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీసంతోషిమాత దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత దేవాలయ అధ్యాత్మిక గ్రంథాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల ప్రచార కరపత్రాన్ని కమిటి సభ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 1 నుండి 3 వరకు దేవాలయంలో నూతన జీవధ్వజ పునర్ ప్రతిష్ట కార్యక్రమం కూడా అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి పుష్పగిరి పీఠాధిపతి అభినవోదండ విద్యాభారతి స్వామి కరకమలములచే ప్రతిష్టా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారుల ఆశీస్సులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, కమిటి సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, బెలిదె అశోక్, బ్రాహ్మండ్లపల్లి మనోహర్‌గుప్తా, యామా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, పూస నాగయ్య, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, భక్తులు బొమ్మిడి పద్మ, బచ్చు నీరజ, చాపల శైలజ, నిమ్మల రేణుక, ఓరుగంటి జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



### కృష్ణ నీళ్లు ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న

# కళ్ళున్న కబోధిలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్


### మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : కృష్ణానది నీటిని అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్నా అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కండ్లున్న కబోదిలా ఉందని, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నాగార్జునసాగర్ కు వెయ్యి టీఎంసీల నీరు వస్తే అందులో 60% ఆంధ్ర, 40% తెలంగాణ వాడుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు పదివేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రకు దొంగతనంగా తరలించారని అన్నారు.వాళ్లకు రావాల్సిన నీటినే కాకుండా ఇంకా అక్రమంగా నీటిని తరలిస్తున్న ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి లు నోరు మెదపకపోవడం మన దౌర్భాగ్యమన్నారు.మా నాయకులు హరీష్ రావు కృష్ణా జలాలను అక్రమంగా వాడుకుంటున్నారని కేఆర్ఎంబి వద్ద ధర్నా చేస్తామని, ఢిల్లీకి వెళ్తామని హెచ్చరించిన తర్వాత కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు.కృష్ణ నదిపై తుంగభద్ర, నావలి రెండు చెక్ డ్యాములు తయారు చేసేందుకు ఆంధ్ర తిరుగుతున్నా ఆ ప్రాజెక్టులు కట్టవద్దని కె ఆర్ ఎం బి కి పోయి చెప్పిన దాఖలాలు లేవన్నారు. బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న, కేంద్ర మంత్రులుగా బండి సంజయ్ కిషన్ రెడ్డిలు ఉన్న ఈ విషయమై స్పందించలేదని, తెలంగాణ వాటా ప్రకారం కృష్ణా జలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏడాదికి రెండుసార్లు నీళ్లు ఇచ్చామని, లిఫ్టుల ద్వారా లక్ష ఎకరాలకు, నాగార్జునసాగర్ ద్వారా 4:30 లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇచ్చామన్నారు.తెలంగాణను ఎడారిగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని, భవిష్యత్తులో ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, భువనగిరి ల నియోజకవర్గ ప్రజలు తాగునీటికీ కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నాగార్జునసాగర్ వద్ద కేంద్ర బలగాలను తొలగించాలని శ్రీశైలం వద్ద ఆంధ్ర బలగాలు ఉంటే నాగార్జునసాగర్ వద్ద కేంద్ర బలగాలను ఉంచడం ఏమిటని ప్రశ్నించారు.చంద్రబాబు సన్నాయి నొక్కులకు మాయమాటలకు రేవంత్ రెడ్డి లొంగిపోయి తెలంగాణను ఎడారిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల సారథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జల పోరాటం మొదలవుతుందన్నారు.కృష్ణాజిల్లాల అక్రమ తరలింపు పై ఢిల్లీకి వెళ్లి కేఆర్ఎంబిని ప్రశ్నించేందుకు మేము వస్తామని మీరు వస్తె కలసి పోరాడుదామన్నారు.జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని ఒప్పించి ఆంధ్రకు పోయే నీటిని ఆపాలన్నారు. ఎస్సారెస్పీ రెండవ దశ ద్వారా ఆరేండ్లు నీళు ఇచ్చామని ప్రస్తుతం రైతులకు సాగునీరు నీళ్లు ఇవ్వకపోవడంతో రైతుల పంటలు ఎండిపోయే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. కృష్ణ జలాలు ఆంధ్రకు అక్రమ తరలింపును అడ్డుకోవడం తో పాటు రైతుల పంటలకు సకాలంలో నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మార్పు తెచ్చుకొని అభివృద్ధి చేస్తారనుకుంటే రోజుకో మాట మారుస్తూరని ఆరోపించారు. 6 గ్యారంటీల మాట ఎటు పోయిందని, మహిళలకు సంక్షేమ ఫలాలు ఏమయ్యాయి అని, విద్యార్థులకు స్కూటీలు ఏమయ్యాయని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఇప్పుడే ఈ విధంగా ఉంటే వేసవికాలం ముందే ఉందని, రైతులు వేసిన పంటలు ఎండిపోయి రైతులు అప్పుల పాలయ్యే ప్రమాదం ఉందని, ఇప్పుడే రైతులు అప్పుల పాలై రాష్ట్రంలో రోజుకి ఒకరు ఎక్కడో ఒకచోట ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రైతులకు సాగునీరు అందించాలని,వారి సంక్షేమం కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీరు, త్రాగునీరు అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, మాజీ జెడ్పిటిసి సభ్యుడు బీరు మల్లయ్య, మండల అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, పుట్ట వీరేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఖాజా అజిముద్దీన్, బబ్లు భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

### – ఎంపీడీవో పై డిఆర్డిఏ పిడి అసంతృప్తి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : జాతీయ ఉపాధి హామీ పనులలో మండల వ్యాప్తంగా ఎంపీడీవో పర్యవేక్షించకపోవడం మొక్కల పెంపకంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోవడంపై డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని లెంకలపల్లి గ్రామపంచాయతీలో ఉన్న నర్సరీని ఆయన శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు గంటసేపు ప్రభుత్వ పనులపై సమీక్ష నిర్వహించారు. మొక్కల పెంపకంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసి రికార్డుల్లో. నమోదు చేయాలని పేర్కొన్నారు.అలాగే ప్రతి శుక్రవారం వాటర్ డే గా ప్రభుత్వం ప్రకటించిందని దాని విధిగా అందరూ నిర్వర్తించాలని సూచించారు. ఉపాధిహామీలో పనిచేసిన కూలీలకు దినసరి కూలీ 300 రూపాయలు అందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో హరితహారంలో నాటిన మొక్కలను ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు సంరక్షించే బాధ్యత ఎంపీడీవో పర్యవేక్షించాలని సూచించారు. ఇటీవల మొక్కల నరికివేత పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో మండల వ్యాప్తంగా పర్యవేక్షణ లేకపోవడం వలనే హరితహారం చెట్లు నరికి వేస్తున్నారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు సూచించారు. ఎంపీడీవో పై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పిడి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, వివేక్ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

# ప్రిన్స్ మెడికల్ షాప్‌ను ప్రారంభించిన పైళ్ళ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రిన్స్ మెడికల్ షాప్‌ను ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర ఔషధాలు సమయానికి అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని, ఈ మెడికల్ షాప్ ద్వారా స్థానికులకు మెరుగైన ఆరోగ్య సేవలు లభించనున్నాయన్నారు. మెడికల్ షాపులు కేవలం వ్యాపార కేంద్రాలుగా కాకుండా, ప్రజల ఆరోగ్యానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కాశీం పైళ్ల సోమిరెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి తోపాటు పలువురుని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎండి సమీరుద్దీన్,పి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్, జినకల కనకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మెంట సురేష్, మహ్మద్ అలీ మునిరుద్దీన్, బుషిపాక రమేష్, ఆలకుంట శ్రీను, అవిశెట్టి రాజాలు, సోమలింగా చారి,శ్రీను, ఎండి జానీ ,పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం జగదీష్‌ను పరామర్శించిన ప్రభుత్వ విప్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యుడు బొల్లారం జగదీష్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నాగారంలోని కీర్తి హాస్పిటల్‌లో జగదీష్ చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి జగదీష్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా అతని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

# మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యను అవమానించడం తగదు

### – మదర్ డైరీ మాజీ డైరెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి



రాజాపేట, మేజర్‌న్యూస్ : ఇల్లెందు నియోజకవర్గం నుంచి ఐదు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నరసయ్యకు సీఎం అపాయింట్ మెంట్ కోసం నాలుగు సార్లు ప్రయత్నించిన నిరాకరించారని, గురువారం స్వయంగా సీఎం ఇంటికి వెళ్లిన భద్రతా సిబ్బంది అనుమతించకపోవడం బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతల పూరి వెంకట్ రామ్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ. గుమ్మడి నరసయ్య ఐదు దఫాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఎలాంటి అహంకారం, దర్పం ప్రదర్శించకుండా, సామాన్యుడిలా జీవిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని. గతంలో అసెంబ్లీకి సైకిల్ లేదా ఆటో, బస్సుల్లో వెళ్లేవారని అలాంటి నాయకుడు ప్రజా సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డిని కలవాలని ప్రయత్నిస్తుంటే సీఎం మాత్రం వారిని సాధారణ వ్యక్తిల భావిస్తున్నారని,ఖరీదైన కార్లల్లో తిరిగే డబ్బులున్న నాయకులకే సీఎం అపాయింట్ మెంట్ దొరుకుతుందని, సీఎం సోదరులకు ఎటువంటి పదవులు లేకున్నా, అధికారులు మాత్రం వారికి రాచ మర్యాదలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సీఎం పీఠం మీద ఉన్న శ్రద్ధ,ప్రజా సమస్యలపై లేదని ఎద్దేవా చేశారుఎద్దేవా చేశారు. ఇకనైనా మాజీ ప్రజా ప్రతినిధులను గౌరవించాలని కోరారు.

# వ్యక్తిగత ప్రమాద బీమా పథకం ప్రతి కుటుంబానికి ధీమా

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని గణపారం రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద శుక్రవారం మునగాల తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.పి.పి. యమ్.మేనేజర్ మణికంఠ మాట్లాడుతూ ఏడాదికి రూ 550 తో ప్రమాద బీమా చేయించుకుంటే ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటుంబానికి రూ 10 లక్షల ఆర్థిక భరోసా అందుతున్నారు.18 నుంచి 65 ఏండ్ల లోపు వారు ఎవరైనా పాలసీ చేయించుకోవచ్చు అని తెలిపారు. మరింత సమాచారం కొరకు దగ్గరలోని పోస్టాఫీస్‌లో సంప్రదించాలని కోరారు. పాలసీ తీసుకున్నవారికి ప్రమాద జరిగితే ఐ.పి.డి కింద ఒక లక్ష వరకు రీఎంబర్స్మెంట్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.యమ్ దయాకర్, బి.పి ఎం.హరిప్రసాద్, రామ నర్సయ్య, నాగార్జునపు.బ్రహ్మాచారి, నరేష్, అబెద, ముని, మోతీలాల్, సందీప్, సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.



# పంటల రక్షణకు సోలార్ ఫినిషింగ్ ఏర్పాటుకు సహకరించాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో వరి పంటతో సహా పలు రకాల పంటలకు కోతుల బెడద ఏర్పడిందని, పంటలను కోతులు ధ్వంసం చేస్తున్నాయని, కోతుల నుండి పంట రక్షణ కోసం సోలార్ ఫినిషింగ్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం సహకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మాజీ డిసిసిబి చైర్మన్ ఉత్తరపు పాండురంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కోతులో ఉన్న పంట నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా సహకరించి సోలార్ ఫినిషింగ్ ఏర్పాటుకు తోడ్పడాలన్నారు.

# పెట్టుబడిదారీ విధానం పతనం కావడం ఖాయం




కోదాడ, మేజర్‌న్యూస్ : సోషలిజమే అజె యం మని పెట్టుబడి దారి విధానం పతనం ఖాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్ లో ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా సిపిఎం పార్టీ 24వ మహాసభ రాజకీయ తీర్మానం, ముసాయిదా, సమీక్ష నివేదికపై నిర్వహించిన సామూహిక అధ్యయనం చర్చావేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడుతూప్రపంచంలో దోపిడి, పీడన ,వివక్షత, అణచివేత, ఆర్థిక సమానతలు ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయం గా నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ఆపాలనిడిమాండ్ చేశారు. గతసంవత్సరం ఇరుదేశాల ఘర్షనులమూలంగా వేలాదిమంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. యుద్ధం ఇలాగే కొనసాగితే మరింత మరణ హెూమం జరుగుతుంద న్నారు. భవిష్యత్తులో ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు జరగాకుండా చూడాలన్నారు. ట్రంపు అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచ దేశాలపై ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్నారనే నెపంతో భారతీ యులకు బేడీలు వేసి ఇండియాకు తీసుకురావడం సరికాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ చర్చ కార్యక్రమంలో బెల్లంకొండ సత్యనారాయణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, సిపిఎం చిలుకూరు, కోదాడ రూరల్ మండల కార్యదర్శి లు నాగటి చిన్నరాములు, అలస గాని బ్రహ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, వి నారాయణ జుట్టుకొండ వీరయ్య, కుక్కడ పు నళిని, కోటేశ్వరరావు, శ్రీను, సంపతి పిచ్చయ్య, షేక్ సైదా హుస్సేన్, తిరుపతయ్య, కబీర్దాస్, సురభి లక్ష్మి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః గురుకుల ప్రవేశ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ నీలా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశానికి 6, 7, 8, 9 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీకి ఈనెల 23న బాలెంలలోని సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 753 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షకు సమయానికి గంట ముందుగా విద్యార్థులను పరీక్షా హాల్లోకి అనుమతిస్తామన్నారు. పరీక్షకు కావల్సినవి బాల్‌పాయింట్ పెన్ (బ్లూ, బ్లాక్), హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, ఆధార్ కార్డు, పాస్ ఫోటో తప్పనిసరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. ఓఎంఆర్ పద్ధతిలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యుత్, తాగునీటి సౌకర్యం, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు డెస్ బెంచీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం 23న ఆదివారం హాలియా చైతన్య ఫంక్షన్ హాల్‌లో జరిగే సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండా నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు తరలి రావాలని ఈ నియోజకవర్గంలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగస్తులందరూ పాల్గొని సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో మీ పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లినల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి లినాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి. గిరిజన బంజారా డ్రెస్ అయినా హిరేనా ప్రతి మహిళా బంజారా డ్రెస్ ధరించి అత్యధిక గిరిజన ప్రజలు రావాలని కోరారు. వివిధ హెూదాలో ఉన్న రాష్ట్ర జిల్లా గిరిజన నాయకత్వం అందరూ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక్ .గిరిజన రాష్ట్ర నాయకులు మేరావత్ ముని నాయక్. ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దరావత్ హరినాయక్, టిఆర్‌జిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకి బారికేడ్స్ ఏర్పాటు కై సహకరించిన

# ఎ.కె.ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం

## - హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం మిర్యాలగూడ రోడ్డు లో రెండు చోట్ల బారికేడ్లను ప్రారంభించిన ఎస్ఐ సతీష్ రెడ్డి, ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్. హాలియా మున్సిపాలిటీలోని మిర్యాలగూడ రోడ్డునందు ప్రతి నిత్యం వేల కొద్దీ వాహనాలు తిరుగుతున్నాయి, గడిచిన రెండు మూడు సంవత్సరాలలోనే పదుల సంఖ్య లో రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. అట్టి విషయం గమనించిన ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహనాల యొక్క వేగాన్ని తగ్గించినట్లయితే కొంత మేరకు ప్రమాదాల నివారణ చేయొచ్చు అని భావించి పోలీస్ శాఖ వారిని సంప్రదించి బారికేడ్లు ఏర్పాటుకి తమ ఫౌండేషన్ తరుపున సహకారం అందిస్తాము అని విన్నతి పత్రాన్ని హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డికి అందజేయడం జరిగినది దానికి సానుకకూలంగా స్పందించిన ఎస్ఐ పోలీస్ శాఖ తరుపున సహకారం అందించి ఈ రోజు హాలియా పట్టణం మిర్యాలగూడ రోడ్డులో రెండు చోట్ల బారికేడ్లను ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించిన ఎస్ఐ సతీష్ రెడ్డి. ఈ సందర్భంగా హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది రోజులుగా కష్టపడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకి దాదాపు 30 వేల రూపాయలతో రెండు చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్



కుమార్‌ని ఫౌండేషన్ సభ్యులను అభినందిచారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ నెమ్మదిగా వాహనాలు నడపాలని, సురక్షితంగా గమ్యం చేరాలని ప్రజల భద్రత కై మా పోలీస్ శాఖ ఎప్పుడూ నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ “ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రహదారి భద్రత చర్యలు తీసుకోవడం మా బాధ్యతగా భావిస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని భద్రతా ఏర్పాట్లు చేయనున్నాం” ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్, సాయి బృందవన్ కాలనీ అధ్యక్షులు అలుగుల శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ శాఖ, జానీ మైకల్, మన్నెం కోటి, మోకారాల అనిల్, గంగుల అంజి యాదవ్, మేకల శివ యాదవ్, కొత్తపల్లి ప్రసాద్ ముదిరాజ్, వల్లందాసు సైదులు గౌడ్, అనుముల మధు, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో రెడ్డి అగ్రవర్ణానికి పాతర పెట్టాలి

## బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రెడ్డి అగ్రవర్ణానికి పాతర పెట్టాలాని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2028 లో బీసీ ముఖ్యమంత్రి కాబోతున్నాడని ఆయన అన్నారు. బీసీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి టికెట్ ఇవ్వమని ప్రభుత్వానికి మొరపెట్టుకున్నామని కానీ బీసీలకు అవకాశం ఇవ్వకుండా అన్ని ఎమ్మెల్సీ స్థానాలలో రెడ్డి అగ్రవర్ణానికి అభ్యర్థులకు టికెట్ ఇచ్చారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో రెడ్డిలు 5 శాతానికి కూడా దామాషా ప్రకారం లేరని ఎంతో పలికారు. అసెంబ్లీలో 40 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, మళ్లీ వారిని గెలిపిస్తే 46 మంది వారే అవుతారని, ఇది పార్టీల మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని, కేవలం బీసీ సామాజిక వర్గానికి, రెడ్డి అగ్రవర్ణానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అని ఉన్నారు. అగ్రవర్ణాలు కేవలం ఓట్ల కోసమే వాడుకొని పబ్బం గడుపుతున్నారని, బీసీల ఓట్లు వేసుకొని బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. బీసీలు ఏకమై ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేయకుండా ఓడించి బీసీ బిడ్డలైన పూల రవీందర్ కు బీసీలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మళ్లీ కెసిఆర్ అధికారంలోకి రావాలంటే బీసీ బిడ్డకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పదవిని బీసీలకు ఇవ్వాలని, అప్పుడే మూడోసారి అధికారంలోకి రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని పార్టీలు బీసీలకు అవకాశం కల్పించాలి. పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం పూర్తిగా రెడ్డి వర్గానికి చెందిన వారేనని ఆయన స్పష్టం చేశారు. బీసీ వర్గాలలో ఉద్యమం మొదలైందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకుడే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీసీలు అణిచివేతకు గురికాకుండా అంచలంచెలుగా ఎదిగి రాష్ట్రంలో పాలించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని ఆయన అగ్ర వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీలు మార్పు తెచ్చుకొని బీసీల అభివృద్ధి కోసం కంకణబద్ధులై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహ స్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సబన్ కర్ వెంకటేశం, వివిధ మండలాల అధ్యక్షులు అశోక్ చారి, యాదగిరి, రాములు, శ్రీరాములు, వట్టి పల్లి రాజు, పల్లె రాజాలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే దొంగల హల్‌చల్

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని అప్పన్నపేట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఇద్దరు గుర్తు తెలియని దొంగలు పల్సర్ బైక్‌పై వచ్చి సోమగాని లక్ష్మి ఇంటి వెనుక నుండి లోపలికి వచ్చి బీరువాను పగులకొట్టి బీరువాలో ఉన్న 17 గ్రాముల బంగారం,10 తులాల వెండి పట్టీలు, రూ.50 వేల నగదు దొంగలించుకుపోయారు. సోమగాని లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

సూర్య



# కలెక్టర్ గారు స్పందించండి..

# మేము నష్టపోయాం...

## మా నష్టానికి కొంత టైం ఇవ్వండి

## 4 గజాల స్థలానికి డబ్బులు కడితే మూడు గజాల స్థలాన్ని మాత్రమే ఇచ్చారు

## పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు..

## మరో మూడు రోజులు అవకాశం ఇవ్వండి...

## జాతర దుకాణదారుల ఆవేదన...



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రతి జాతరలో దుకాణాలు జాతర రోజులతోపాటు జాతర ముగిసిన తర్వాత మరో మూడు రోజులు మేము నడుపుకునే వాళ్ళమని ఈ ఏడాది జాతర ముగిసే ముందు రోజు నుంచే దుకాణాలు తీయమంటూ అధికారులు బెదిరిస్తూ దౌర్జన్యానికి దిగుతూ దాడులు చేస్తున్నారని పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో పలువురు దుకాణదారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. జాతరలో ప్రతిసారి తక్కువ ధరలకు దుకాణాల స్థలాలను కొనుగోలు చేసేవారమని ఈ ఏడాది దుకాణం స్థలం గజం రూ.4200 నిర్ణయించగా ఒక్కరే పది తీసుకొని ఆ ధర కాస్త అమాంతం రూ.8400కు పెంచి అమ్ముకున్నారని ఆరోపించారు. ఇది కాకుండా మూడు గజాల స్థలానికి డబ్బులు కడితే కేవలం రెండు గజాల స్థలం, 4 గజాల స్థలానికి డబ్బు కడితే కేవలం మూడు గజాల స్థలాన్ని మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము దుకాణాలు నడిపితే పెట్టుబడులు రాకపోగా వేలందారులకు మాత్రం లక్షల్లో లాభాలు వచ్చాయన్నారు. ఇదిలా ఉండగా జాతర ముగిసే ముందు రోజు నుంచే అధికారులు దౌర్జన్యం చేస్తూ మాపై దాడులు చేస్తూ మేము ఇంకా ఎన్ని రోజులు డ్యూటీ చేయాలి మీరు దుకాణాలు బంద్ చేసుకొని పోవాలంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు. గురువారం రాత్రి ఓ గాజుల దుకాణందారుడిని తీవ్రంగా కొట్టి జెసిబితో దుకాణాలను తొక్కిస్తామని బెదిరింపులకు గురిచేశారని ఇలాంటి సంఘటనలు గత జాతరలో ఏనాడు లేవన్నారు. సాయంత్రం సమయంలో పట్టణవాసులు అధికంగా జాతరకు వస్తుండడంతో గిరాకీ బాగా అవుతుందని కానీ అధికారులు మాత్రం అత్యుత్సాహంతో సాయంత్రం వేళ దుకాణాలు బంద్ చేయించడంతో తాము ఈ సారి వ్యాపారం ఎంతో నష్టపోయామన్నారు. మా వ్యాపారాలు నడవకుండా మంచినీళ్లు రాకుండా చేయించడం, కరెంట్ కట్ చేయించడం జరిగిందన్నారు. మా నుంచి లక్షల్లో డబ్బులు చేతులు మారాయని మాకు మాత్రం చేసిన పనికి తగ్గ ప్రతిఫలం కూడా రాలేదని వాపోయారు. వేలందారులు లక్షల్లో లాభాలు పొందితే తాము కష్టపడి లక్షల్లో నష్టపోయామని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మాకు తగిన న్యాయం చేసి సోమవారం వరకు దుకాణాలు నడుపుకునేందుకు అవకాశం కల్పించాల్సిందిగా వేడుకున్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి..

## పిఓ, ఎపిఓ, ఓపిఓ, యమ్ఓలకు ఎమ్మెల్సీ ఓటింగ్‌పై శిక్షణ..

## ఎన్నికల్లో ప్రాధాన్యత ప్రకారం ఈసిఐ వారి వైలెట్ స్కెచ్ పెన్నుతో రాయాలి ః జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ఎన్నికల విధులను సిబ్బంది పకడ్బందీగా






నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఫిబ్రవరి 27న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఏపిఓ, ఓపిఓ, మైక్రోఅబ్జర్వర్‌లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27న నిర్వహించడం జరుగుతుందని ఏ ఒక్కరికి విధుల నుండి మినహాయింపు లేదని అందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. విధులపట్ల ఎవరు అలసత్వం వహించరాదని హెచ్చరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని, బ్యాలెట్ పేపర్‌పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమీషన్ వారు ఇచ్చే వైలెట్ స్కెచ్ పెన్‌తో మాత్రమే పోటీచేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1, 2, 3... లేదా రోమన్ అంకెలు సీరియల్ ప్రకారం వేయాలని, మధ్యలో అసంపూర్తిగా నంబర్లు వేసిన, పేర్లు రాసిన, తెలుగు ఇంగ్లీషు అక్షరాలతో రాసిన ఓటు చెల్లదన్నారు. ఫిబ్రవరి 27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫారం 14 ద్వారా ఛాలెంజ్ ఓటు నమోదు చేయాలని, ఫారం 15 ద్వారా టెండర్ ఓటు నమోదు చేయాలని, విజిటర్స్ ఎవరైనా వస్తే వారితో సంతకం తీసుకోవాలని, అధికారులు ఖచ్చితంగా ఐడి కార్డులు ధరించాలని, పోలింగ్ కేంద్రంలోకి మొబైల్, ఆయుధాలు అనుమతిలేదని కంపార్టుమెంట్‌ని వీడియో తీయకూడదని కలెక్టర్ తెలిపారు. తదుపరి పిపిటి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరింటిండెంట్ శ్రీనివాసరాజు, డిటి వేణు, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు. మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు వుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాప్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల వుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖవు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

***"జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్ఛల జలధితరంగ!"...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము వుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!?

సూర్య



# బండసోమారంలో షిర్డీ సాయి బాబా దేవాలయ 23వ వార్షికోత్సవం

## భక్త బృందంచే సాయినాధునికి అభిషేకాలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండ సోమరం గ్రామంలోని శిరిడి సాయి దేవాలయ 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు పతావిష్కరణ , 7 గంటలకు గణపతి హెూమం, 8 గంటలకు ధుని పూజా, 8 గంటల 30 నిమిషాలకు బాబాకు ప్రత్యేక అభిషేకాలు , మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి 12 గంటల 30 నిమిషాలకు సాయి తీర్థప్రసాద వితరణ మరియు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అర్చక స్వాములచే నవగ్రహాల పూజా కార్యక్రమాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయి బాబా గుడి అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ పెద్దలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావి నరసింహారెడ్డి సుమతి, రావి వెంకటరెడ్డి సుమలత, అధ్యక్షులు రావి శ్రీహితి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కాటిక జంగయ్య అనుజారాణి, జుబితా శ్రీనివాసరెడ్డి గ్రామంలోని పెద్దలు, గ్రామస్తులు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నాడు నేటి బాబా 23వ వార్షికోత్సవం సందర్భంగా రావి శ్రీనివాస్ రెడ్డి దీపిక దంపతులు కుటుంబ సభ్యులు సుమారు 600 మందికి పైగా మహా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలియజేశారు.

## మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహెూత్సవములలో భాగంగా

# విమాన దిగ్దేవతా విశేష హెూమములు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ దివ్య విమాన బంగారు గోపురం మహాకుంభ సంప్రోక్షణ, పంచకుండాత్మక యాగం ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, అర్చకులు, వేద పండితులు, యజ్ఞాచార్యులు, పారాయనీకులు నిర్వహించినారు. ఉదయం ఆలయంలో తిరువీధి సేవ చతుస్తానార్చన, విమాన దిగ్దేవతా విశేష హెూమములు, పంచ వింశతి, కలశ స్నపనము, మూల మంత్ర, మూర్తి మంత్ర హవనము, నిత్యాపూర్ణాహుతి, నివేదన నీరాజన మంత్రపుష్పము శాత్తుమరై తీర్థప్రసాదగోష్ఠి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం 6గం.లకు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ ద్వారాది కుంభార్చన చతుస్థానార్చన మూర్తిమంత్ర హెూమములు దాన్యాదివాసము పూర్ణాహుతి నివేదన తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించి తిరువీదుల గుండా స్వామి అమ్మవార్లను పల్లకిపై విహరింపచేసి స్వామివారిని ఆలయంలోకి తీసుకెళ్లారు.పంచ వింశతి 25 కళాశాలలో పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చెరకురసం, ఎర్ర చందనం నేరు, కుంకుమ నీరు మారపత్రి నీరు, కదలి జలములు, శుద్ధ జలములు సర్వ ఔషద జలములు, పుష్పోదకం, పాలొదకం గందోదకం, హెూమోదకం, రత్నోదకం, సరిత్తొయం మొదలగు పవిత్ర జలములను 25 కళాశాలలో నింపి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు... ఈ మహాకుంభ సంప్రోక్షణలో బాగంగా పంచ వింశతి కలశ స్నపన వేడుక నిర్వహించుట ఎంతో ప్రశద్దమైనది. 23వతేది రోజు సుదర్శన లక్ష్మీ నరసింహ దివ్య విమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్ఠా మహెూత్సవం జరుగనున్నవి. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, కార్యనిర్వాహణాధికారి ఏ. భాస్కరరావు, ఉప కార్య నిర్వహణ అధికారి, సహాయ కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక

# హజరత్ సయ్యద్ ఉర్సు ఉత్సవం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్
- హిందూ ముస్లింలు ఇష్టంగా కొలిచే దైవం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన జాజుల



మునుగోడు, మేజర్‌న్యూస్ : మతసామరస్యానికి ప్రతీక హజరత్ సయ్యద్ ఉర్సు ఉత్సవం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇప్పర్తి ,కోతులారం గ్రామాల మధ్యన వెలసిన శ్రీ హజరత్ సయ్యద్ షరీఫ్ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ ఉర్సు ఉత్సవంలో పాల్గొని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్రం సకల కులాల మతాలకు నిలయమని తారతమ్యాలు లేకుండా బేధ భావాలు లేకుండా కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి నిర్వహించుకునే ఏకైక పండుగ హజరత్ శరత్ సైదులు జాతర అని అన్నారు. ప్రతి సంవత్సరం హిందూ ముస్లింలు కలిసి పెద్ద బారి యెత్తున ఉర్సు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ప్రజలందరూ ప్రతి సంవత్సరం హజరత్ సయ్యద్ దర్గాను సందర్శించి పెద్ద ఎత్తున పాల్గొనడం మతాలకతీతంగా కులాల కచ్చితంగా వేలాదిమంది భక్తిశ్రద్ధలతో పాల్గొనడం ఈ జాతరకు ఉన్న ప్రత్యేక లక్షణమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బొడిగె అశోక్, పూల వెంకటేశం, జాజుల వెంకటేశం, నల్ల నాగిరెడ్డి, గురుజ నరసింహ గౌడ్, జాజుల రవీందర్, కందుల ప్రభాకర్, మేకల గోపాల్, జాజుల నరసింహ, అనంతల స్థాయి గౌడ్, కందుల అనిల్ కుమార్, బత్తుల రవికుమార్, ఈసం బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## పీఓలు, ఏపీఓల 2వశిక్షణ

## జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలకు రెండవ విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఓ.పీ.ఓల ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి అదనపు కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా అర్ధం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు,నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు.



ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి, పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, పీ.ఓలు, ఏ.పీ.ఓలు, ఓ.పీ.ఓలు, ఎలక్షన్ సిబ్బంది శ్రీకాంత్, ప్రశాంత్ లు పాల్గొన్నారు.